# మానవ వికాస వేదిక

## 4వ రాష్ట్ర మహాసభలు

**సమయం: 2013 అక్టోబర్ 6,7 తేదీలు**

**వేదిక: పబ్లిక్ క్లబ్ ఆడిటోరియం (బస్టాండ్ దగ్గర, అనంతగిరి రోడ్), కోదాడ, నల్లగొండ జిల్లా.**

*మిత్రులారా!*

మానవ వికాస వేదిక (మా.వి.వే) సమాజంలో మానవవాదాన్ని ప్రచారం చేసే ఒక స్వచ్ఛంద సంస్థ. ఈ ప్రపంచానికి మనిషే కేంద్రమని, మానవ జీవితాన్ని శాసించే అభౌతిక శక్తులేవీలేవని చాటే మానవవాదం, ఈనాడు ప్రపంచ మంతటా విస్తరిస్తున్న ఒక ఆధునిక జీవన ప్రణాళిక. సాంఘిక, ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయాదిరంగాల్లో ప్రజాస్వామిక విలువలపెంపుకోసం, ప్రజల మానసిక వికాసాన్ని అడ్డగించే మూఢనమ్మకాల తొలగింపు కోసం మానవవాదం సరైన మార్గాన్ని చూపుతుంది. ఆ మార్గాన్ని ప్రజల్లో వ్యాప్తి చేసేందుకే మానవ వికాస వేదిక ఏర్పడింది.

2004 సెప్టెంబర్ 12న ఏర్పడిన ఈ సంస్థ తొలి రాష్ట్ర మహా సభల్ని హైద్రాబాద్ లోను, 2వ రాష్ట్ర మహాసభల్ని 2008లో గోదావరిఖని (కరీంనగర్ జిల్లా)లోను, 3వ రాష్ట్ర మహాసభల్ని బాట సింగారం (రంగారెడ్డి జిల్లా)లోను జరుపుకొని, ఇపుడు 4వ రాష్ట్ర మహాసభలకు సమాయత్త మవుతోంది.

ఈ పదేళ్ల కాలంలో మా.వి.వే. పలు చైతన్య కార్యక్రమాలు చేపట్టింది. గ్రామీణులకు సైన్సునూ, శాస్త్రీయ ఆలోచనలను అందించేందుకు 'సైన్సు ఉత్సవాలు', విద్యార్థులకు 'సైన్సు ప్రతిభా పరీక్షలు' నిర్వహించింది. మూఢనమ్మకాలను, మూఢాచారాలను ఆశ్రయించి, వాటితో ప్రజలను మోసగిస్తూ స్వప్రయోజనాలను సాధించ ప్రయత్నించే దగాకోరుల దుస్తంత్రాలను మా.వి.వే. బట్ట బయలు చేసింది. వాస్తు, జ్యోతిష్యం, వంటి అశాస్త్రీయ ఆలోచనలపైన, వాటిని తమ వ్యాపారంగా మార్చుకొని అసత్యాలను అమ్ముతూ జనాన్ని మభ్య పెడుతున్న వంచకులపైన మీడియాలోనూ, ప్రజావేదికలపైన తన సమర శంఖాన్ని పూరించింది. సూర్య, చంద్ర గ్రహణాల సమయాల్లో తలుపులు బిడాయించుకొని, కాలం చెల్లిన నమ్మకాల సంకెళ్లతో మెదళ్లను కట్టేసుకున్న అజ్ఞానులకు విజ్ఞానాన్ని వెదజల్లింది. ఆ పనిలో మత ఛాందసుల దౌర్జన్యానికి గురైనా వెనకడుగు వేయలేదు.

అవతార మూర్తులమంటూ ఆధ్యాత్మిక ముసుగులతో మెట్ట వేదాంతాలను వల్లించే స్వాములు, బాబాలు, యోగులు, దేశి గురువులు మొదలైనవారి లోగుట్టును రట్టు చేస్తూ వస్తోంది మా.వి.వే. సొంత ఆస్తుల పెంపుకోసం, భూకబ్జాలకు, మాఫియా కార్యకలాపాలకు పాల్పడే వారి నిజరూపాలను అక్షరాలా నిరూపించింది. ఏడేళ్ల బాలిక 'శాంభవి' చదువుకూ,